# దశ

నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM

మంగళవారం 02 09 2025

సంపుటి 1 సంచిక 124

పేజీలు : 02

UDYAM / TS-09-0148996





మీ బొజ్జ గణపయ్యకు మీరు చేసే పూజలను అందరూ చూడాలని మీరు కోరుకుంటున్నారా..? అయితే దశ పత్రిక అందుకు సరైన ప్లాట్ ఫారంగా నిలుస్తుంది. మీరు చేస్తున్న గణపతి పూజలతో పాటు ప్రత్యేకంగా అలంకరించిన గణపతుల ఫోటోలను మీ ప్రాంతం వివరాలను మాకు వాట్సప్ చేయగలరు.

7337546647





## హరీష్, సంతోష్ వల్లే కేసీఆర్ పై మరకలు

**దశ, హైదరాబాద్:** కేసీఆర్ కుమార్తె కవిత మరోసారి బీఆర్ఎస్ పార్టీలో అణుబాంబు వేశారు. కేసీఆర్ పై సీబీఐ విచారణకు ఆదేశించిన అంశంలో కడుపు రగిలి పోతోందని మీడియా ముందుకు వచ్చిన ఆమె, కేసీఆర్ పై మరకలు పడటానికి హరీష్ రావు, సంతోష్ రావే కారణం అని నేరుగా ఆరోపణలు చేశారు. వారిద్దరూ తీవ్రమైన అవినీతికి పాల్పడం వల్లనే ఈ పరిస్థితి వచ్చిందన్నారు. కేసీఆర్ కు డబ్బు యావ లేదని..కానీ హరీష్ , సంతోష్ లు మాత్రం భారీగా అవినీతికి పాల్పడ్డారన్నారు. అందుకే హరీష్ రావును గతంలో కేసీఆర్ నీటి పారుదల మంత్రిగా తొలగించారని కూడా కవిత గుర్తు చేసుకున్నారు. తన తండ్రి పై సీబీఐ కేసు నమోదు చేస్తే..కేసీఆర్ పరువుపోతే తనకు ఆవేదన ఉండదా అని కవిత కంటతడి పెట్టుకున్నారు. హరీష్ రావు, సంతోష్ రావు వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని ఆరోపించారు. తాను ఇలా మాట్లాడుతూంటే తన వెనుక ఎవరో ఉన్నారని ఆరోపిస్తారని నిజానికి వారే రేవంత్ రెడ్డితో కలిసి తన తండ్రిపై కుట్ర చేస్తున్నారన్నట్లుగా మాట్లాడారు. కవిత అమెరికా నుంచి వచ్చిన తర్వాత తెలంగాణ జాగృతి సభ్యులతో సమావేశం అయ్యారు. హరీష్ రావు, సంతోష్ రావు వ్యక్తిగత స్వార్థం కోసమే అవినీతికి పాల్పడ్డారని మండిపడ్డారు. కేసీఆర్ పై సీబీఐ కేసులు పెట్టే అంత పరిస్థితి వచ్చాక..పార్టీ ఉంటే ఎంత పోతే ఎంత, అని ప్రశ్నించారు. ఈ కేసులో కేసీఆర్ కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ధీమా వ్యక్తం చేశారు.

# సెల్ ఫోన్ డ్రైవింగ్ నిషేధం

**ఆర్టీసీ సంస్థ నూతన చర్యలు**

**రాష్ట్రంలోని 11 రీజియన్లలో ఒక్కో డిపోను పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక**




**దశ, హైదరాబాద్:** ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడం ప్రధాన లక్ష్యంగా, ఆర్టీసీ సంస్థ నూతన చర్యలు చేపడుతోంది. డ్రైవర్లు సెల్‌ఫోన్ వాడకంతో ప్రమాదాలు సంభవిస్తున్న ఘటనలను దృష్టిలో ఉంచుకుని, వాటిని నిరోధించేందుకు సంస్థ కఠిన నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో విధుల్లో ఉన్న ఆర్టీసీ డ్రైవర్లు సెల్‌ఫోన్‌ను వాడకూడదని ఆదేశాలు జారీ చేసింది. తాజా నిబంధనలు రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచి అమలులోకి రానున్నాయి. ప్రాథమికంగా, రాష్ట్రంలోని 11 రీజియన్లలో ఒక్కో డిపోను పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేశారు. ప్రాజెక్ట్ ఫలితాల ఆధారంగా, దశల వారీగా మిగిలిన అన్ని డిపోల్లో డ్రైవర్లకు సెల్‌ఫోన్ వాడకంపై నిషేధం అమలు చేయనున్నారు. డ్రైవర్ విధుల్లో చేరేముందు, తన సెల్‌ఫోన్‌ను స్విచ్ ఆఫ్ చేసి, డిపోలోని సెక్యూరిటీ అధికారికి ఆఫీస్ వద్ద డిపాజిట్ చేయాలి. విధులు ముగిసిన తర్వాత మాత్రమే తిరిగి తీసుకోవాల్సి ఉంటుంది. అత్యవసర సందర్భాల్లో డ్రైవర్‌ను సంప్రదించడానికి, ప్రతి డిపోలో ప్రత్యేక సెల్‌ఫోన్ నంబర్‌ను ఏర్పాటు చేస్తారు. ఆ నంబరుకు కాల్ చేసి సమాచారం అందిస్తే, సంబంధిత బస్సు కండక్టర్ ద్వారా డ్రైవర్‌తో సంప్రదించే వీలుంటుంది. ఉట్నూర్ (ఆదిలాబాద్), కామారెడ్డి (నిజామాబాద్), జగిత్యాల (కరీంనగర్), పరకాల (వరంగల్) ఖమ్మం (ఖమ్మం), కూకట్‌పల్లి (సికింద్రాబాద్), ఫరూక్‌నగర్ (హైదరాబాద్), వికారాబాద్ (రంగారెడ్డి), కొల్లాపూర్ (మహబూబ్‌నగర్), సంగారెడ్డి (మెదక్), మిర్యాలగూడ (నల్గొండ)ఉన్నాయి .

## తెలుగువారికి అవకాశం వచ్చింది.. మద్దతివ్వండి: సీఎం రేవంత్

**దశ, హైదరాబాద్:** ఇండియా కూటమి అభ్యర్థికి మద్దతివ్వాలన్న ముఖ్యమంత్రి ఉపరాష్ట్రపతిగా తెలుగు వ్యక్తిని గెలిపించుకునే అవకాశం వచ్చిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ మేరకు మద్దతు ఇవ్వాలని తెలుగు రాష్ట్రాల రాజకీయ ప్రముఖులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మాజీ ముఖ్యమంత్రులు కేసీఆర్, జగన్, మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీలకు విజ్ఞప్తి చేస్తున్నాను. రాజకీయంగా ఉన్న భిన్నాభిప్రాయాలను పక్కన పెట్టి సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలి" అని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుదర్శన్ రెడ్డిని పార్టీలు, రాజకీయాలకు అతీతంగా ప్రకటించామని రేవంత్ రెడ్డి అన్నారు. ఇండియా కూటమి ఆలోచనను ఆయన గౌరవించారని తెలిపారు. హైదరాబాద్‌లో జస్టిస్ సుదర్శన్ రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రస్తుతం ఉపరాష్ట్రపతి ఎన్నికకు అత్యంత ప్రాధాన్యం ఉందని అన్నారు.

## గవర్నర్‌ను కలసిన అఖిల పక్షం

**దశ, హైదరాబాద్:** బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంపునకు సంబంధించిన బిల్లులు శాసనసభలో ఆమోదం పొందాయని, వాటిని ఆమోదించాలని పలువురు నేతలు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కోరారు. సోమవారం ఉదయం పీసీసీ చీఫ్, మంత్రులు, అఖిలపక్ష నేతలు రాజ్ భవన్ కు వెళ్లి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిశారు. స్థానిక సంస్థల్లో ఉన్న 50 శాతం రిజర్వేషన్ నిబంధన ఎత్తివేస్తూ బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచుతూ శాసన సభలో ప్రవేశపెట్టిన పురపాలక, పంచాయతీరాజ్ చట్టం సవరణ బిల్లులు ఏకగ్రీవంగా ఆమోదం పొందిందని, మూడ్ ఆఫ్ హౌజ్ పరిగణనలోకి తీసుకొని బిల్లులను ఆమోదించాలని గవర్నర్ ను కోరారు.తెలంగాణ గవర్నర్‌ను కలిసిన వారిలో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, కెపి వివేకానంద గౌడ(బీఆర్ఎస్), సీపీఐ నేతలు నారాయణ, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ఉన్నారు. అంతకుముందు సోమవారం ఉదయం తెలంగాణ శాసనమండలిలో పురపాలక, పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లులను ఆమోదించారు. ఓవైపు సభలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లులపై చర్చ జరుగుతుంటే, మరోవైపై కాళేశ్వరం కమిషన్ నివేదికపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు నిరసన తెలిపారు.తెలంగాణ శాసనమండలిలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు కేసు ఇప్పుడు సీబీఐ కోర్టులో ఉందని.. బీఆర్ఎస్, బీజేపీ పార్టీల పాత్రపై ఆయన చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్ అవుతున్నాయి. దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన కాళేశ్వరం అవినీతి అంశం ప్రస్తుతం సిబిఐ కోర్టు పరిధిలో ఉంది. ఈ విచారణ కొనసాగుతున్న క్రమంలో అన్ని పార్టీలు న్యాయ ప్రక్రియను గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు.





## గర్భిణీ మృతి కేసులో మరో ముగ్గురి అరెస్ట్

**దశ సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట జిల్లా కేంద్రంలో గర్భిణీ మహిళ మృతి కేసులో మరో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ ప్రసన్నకుమార్ తెలిపారు. సోమవారం సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలు వెల్లడించారు. మోతె మండలం రాఘవాపురంకు చెందిన గర్భిణీ అనూష మే నెలలో లింగ నిర్ధారణ కోసం ఆర్ఎంపీ యాదగిరిని కలిసింది. పరీక్షల్లో ఆడపిల్ల అని తెలియడంతో సూర్యాపేటలోని ఒమేగా హాస్పిటల్ లో అబార్షన్ చేయించుకుందని, తీవ్ర రక్తస్రావంతో అనూష మృతి చెందిందిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటయ్య, ఎస్సై ఏడుకొండలు ఉన్నారు.

## అనుమతుల జారీలో జాప్యం వద్దు


**బహుళ అంతస్తుల భవనాలు, ఇతర నిర్మాణాలకు అనుమతులు జారీ**

**జాప్యంపై అధికారులపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం**



**దశ, హైదరాబాద్:** బహుళ అంతస్తుల భవనాలు, ఇతర నిర్మాణాలకు సంబంధించి అనుమతులు జారీ చేసే విషయంలో జరుగుతున్న జాప్యంపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బహుళ అంతస్తుల భవనాలు, గేటెడ్ కమ్యూనిటీల నిర్మాణం, ఇతర అనుమతుల విషయంలో కొందరు అధికారులు ఉద్దేశపూర్వకంగా అలసత్వం చూపుతున్నారని మండిపడ్డారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో హెచ్ఎండీఏ పరిధిలో బిల్డ్ నౌ కింద పనుల అనుమతుల అంశంపై ముఖ్యమంత్రి గారు సమీక్షించారు. అనుమతుల జాప్యంలో ఆలస్యానికి కారకులను గుర్తించి వారిని సరెండర్ చేయాలని హెచ్ఎండీఏ కార్యదర్శిని ఆదేశించారు. ముఖ్యంగా నీటి పారుదల శాఖ విభాగం అధికారులపై పలు ఆరోపణలు వస్తున్నాయని, వాటిని ఎంతమాత్రం సహించేది లేదని స్పష్టం చేశారు. హెచ్ఎండీఏ పరిధిలోని చెరువులు, నాలాల, ఇతర నీటి వనరులకు సంబంధించి లైడార్ సర్వేను తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. సమగ్రమైన వివరాలున్నప్పుడు మాత్రమే ఎటువంటి వివాదాలకు తావుండదని అన్నారు. ఈ విషయంలో జీహెచ్ఎంసీ, హైడ్రా , ఇరిగేషన్ అధికారులతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ త్వరగా అనుమతులు మంజూరు చేయాలని ఆదేశించారు. సమీక్ష సమావేశంలో హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, హైడ్రా కమిషన్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం నలుగురు దుర్మరణం



**దశ, మహబూబ్ నగర్:** అడ్డాకుల వద్ద సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతిచెందారు. మరో ఐదుగురికి గాయాలయ్యాయి. హైదరాబాద్ నుంచి ప్రొద్దుటూరుకు ప్రయాణికులతో వెళ్తున్న ట్రావెల్ బస్సు రాత్రి 2గంటల సమయంలో అడ్డాకుల వద్ద ముందు వెళుతున్న లారీని వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు క్లీనర్ హసన్ (35),అస్రాఫ్ ఉన్నిసా (70), ఎల్లమ్మ (40), మరో మహిళ అక్కడికక్కడే చనిపోయారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు.

## బియ్యం నిల్వలపై అధికారుల ఆగ్రహం

**విద్యార్థులు తక్కువ.. ఇండెంట్ ఎక్కువ ఎందుకు.**

**కుల్లిన కూరగాయలు.. కల్తీకారంపొడి .**

**హాస్టళ్ల నిర్వాహనపై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అసహనం.**

**అబ్దుల్లాపూర్‌మెట్ పరిధిలోని ఉన్న హాస్టళ్ల ఆకస్మీక తనిఖీలు.**



**దశ, అబ్దుల్లాపూర్‌మెట్ :** బీసీ హాస్టళ్లలో బియ్యం నిల్వలపై విజిలెన్స్ ఎన్స్‌ఫోర్ మెంట్ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండల పరిధిలోని విజిలెన్స్ ఎన్స్‌పోర్‌మెంట్ ఎస్పీ (స్పెషల్ ఫోర్స్) అడిషనల్ ఎస్పీ సత్యనారాయణ, డీఎస్‌వో వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహస్దీదార్ రామకృష్ణ, ఇన్‌స్పెక్టర్ లక్ష్మయ్య బృందంతో పాటు స్థానిక రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఇంద్రాణిలతో కూడిన అధికారుల బృందం మండల పరిధి బాటసింగారంలో ఉన్న చంద్రాయన్‌గుట్ట, నాంపల్లికి చెందిన బీసీ వెల్ఫర్ హాస్టళ్లను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. హాస్టళ్లలో అధికంగా బియ్యం నిల్వలు ఉండడంతో హాస్టళ్ల నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆగస్టు 31వ తేదీ వరకు బియ్యం పూర్తి కావాల్సి ఉండగా ఇంకా గోదాంలో 100కు పైగా బియ్యం బస్తాలు ఉండడం వల్ల అనుమానాలకు తావిస్తోందని అభిప్రాయపడ్డారు. కూరగాయల స్టోర్ రూం కూడా పరిశీలించి.. అందులో కూల్లిన ఉల్లిగడ్డ, ముదిరిన సొరకాయలు పిల్లలకు ఎలా వండిపెడుతారని ప్రశ్నించారు. అదే విధంగా ఆశీర్వాదం కారంపొడి కూడా కల్తీ కారంపొడి వాడడంపై హాస్టళ్లు సిబ్బందిని నిలదీశారు. మీ ఇంట్లో ఇలాగే వాడుకుంటారని.. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం అడుతున్నారని శివమెత్తారు. అదేవిధంగా విద్యార్థులకు రోజువారిగా అందించాల్సిన ఆహారాన్ని హాస్టల్ సిబ్బంది సరిగా రికార్డులు మెయింటెన్ చేయకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే విధంగా ఎల్బీనగర్ బీసీ వెల్ఫర్ హాస్టల్‌లో తనిఖీలు నిర్వహించగా.. అందులో విద్యార్థులకు అందించి గుడ్డు చిన్నగా ఉండడంపై, పురుగు పట్టిన కంది పప్పును వాడడంపై ప్రిన్సిపల్ వెంకట్‌రెడ్డి మందలించారు. విద్యార్థులకు తగిన విధంగా అటెన్సీ సిస్టర్ లో సరిగా వివరాలు లేకపోవడంతో అధికారులు పలు విధాలుగా ప్రశ్నించారు. మళ్లీ ఈ తప్పిదాలు పునరావృత్తం కాకుండా చూసుకుంటామని ప్రిన్సిపల్, సిబ్బంది తెలిపారు. అదే విధంగా బాటసింగారం గ్రామంలో ఉన్న ఎస్పీ హాస్టల్‌లో తనిఖీలు నిర్వహించారు. అనంతరం తమ దృష్టికి వచ్చిన వివరాలను రాతపూర్వకంగా రాసి సంతకాలు తీసుకున్నారు.

## గౌరెల్లిలో చైన్ స్నాచింగ్

**దశ, ఎల్బీనగర్:** నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌరెల్లి గ్రామంలో వృద్ధురాలి మెడలో ఉన్న బంగారు పుస్తెల తాడును గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు తెంపుకుని పారిపోయిన ఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. గౌరెల్లికి చెందిన వీరమ్మ(65) సోమవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఆమె వెనుకాలే పల్సర్ బైక్ పై వచ్చిన ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ఆమె మెడలోని 3 తులాల బంగారు పుస్తెలా తాడును తెంపుకుని వెళ్లిపోయారు.

## మాదాపూర్లోని ఫిజిక్స్ వాలా కాలేజీలో విద్యార్థుల ఆందోళన

**దశ, హైదరాబాద్;** మాదాపూర్ లోని ఫిజిక్స్ వాలా కాలేజీ లో విద్యార్థులు ఆందోళనకు దిగారు.గత నెల రోజులుగా ఫుడ్ పాయిజాన్ అయిన పట్టించుకోవడం లేదని విద్యార్థుల ఆవేదన. ఇప్పటికే పలువురికి హాస్పిటల్ లో ట్రీట్మెంట్తీ సుకుంటున్నారు. ఈ విషయాల్నీ కాలేజీ యాజమాన్యం గొప్యంగా ఉంచుతోంది. మాదాపూర్ లోని హాస్టల్ క్యాంపస్ లో నవ తెలంగాణ విద్యార్థి సంఘం ఆందోళనకు దిగింది. ఆగష్టు 13న సెకండ్ ఇయర్ విద్యార్థి వీరేందర్ వాంతులు, వీరేచనలతో ట్రీట్మెంట్ పొందెతూ మృతి చెందాడు. విరేందర్ మహారాష్ట్ర కు చెందిన విద్యార్థి. మరో విద్యార్థి సూర్య సైతం సూసైడ్ చేసుకొని మృతి చెందాడు. ఫుడ్ లో జంతువుల దంతాలువచ్చిన పట్టించివడం లేదని విద్యార్థుల ఆవేదన.ఫిజిక్స్ వాలా కాలేజీ పై వెంటనే చర్యలు తీసుకోవాలి విద్యార్థుల, విద్యార్థి సంఘాల డిమాండ్. ఒక రోజు వండిన ఆహారం మరో రోజు కూడా వడ్డిస్తున్నారని ఆరోపించారు.

## బంతి కోసం వెళ్లి చిన్నారి మృతి

**అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఘటన.**

**దశ, అబ్దుల్లాపూర్‌మెట్ :** బంతి కోసం వెళ్లిన కొడుకు తండ్రి గూడ్స్ వాహనం చక్రాల కింది పడి మృతి చెందిన విషాదకారమైన సంఘటన అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. యాదాద్రి-భువనగిరి జిల్లా, రామన్నపేట గ్రామానికి చెందిన కళ్లెం నరేష్ (24) తన కుటుంబ సభ్యులతో కలిసి రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం లష్కర్‌గూడ నివాసముంటూ.. గూడ్స్ వాహనం నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం ఉదయం నరేష్ తన గూడ్స్ వాహనం వెనుకకు తీస్తుండగా.. అతని కుమారుడు కళ్లెం రోహిత్ (13) బంతితో ఆడుకుంటున్న క్రమంలో బంతి గూడ్స్ వాహనం కింది వెళ్లడంతో బంతి కోసం వెళ్లిన రోహిత్ తలపైకి గూడ్స్ వాహనం వెనుక టైర్ వెళ్లడంతో తీవ్ర రక్తస్రారం అయి రోహిత్ అక్కడిక్కడే మృతి చెందాడు. దీంతో సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తి ఉస్మానియా దవాఖానకు తరలించారు.

దశ
నిజం.. నిర్భయంగా..

02
మంగళవారం
2-9-2025
WWW.
DASHANEWS
.COM



## వినాయక నిమజ్జన ప్రాంతాన్ని పరిశీలించిన అధికారులు

**దశ సూర్యాపేట ప్రతినిధి :** ఈనెల 5 వతారీకు శుక్రవారం రోజున సూర్యాపేట పట్టణంలో నిమజ్జనం జరుగు సద్దుల చెరువు ప్రాంతాన్ని సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవ్ రావు, డీఎస్పీ ప్రసన్న కుమార్, మున్సిపల్ కమీషనర్ సిపిచ్.హన్మంత రెడ్డి, యంఆర్ఓ కృష్ణయ్య తమ సిబ్బందితో కలసి సందర్శించి నిమజ్జనం కొరకు ఏర్పాటు చేయు క్రేన్ పెట్టె ప్రాంతాలను, భారీ కేడింగ్, లైటింగ్ ఏర్పాటు ప్రాంతాలను సందర్శించారు, ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఈనెల 5 వ తారీకున ఉత్సవ కమిటీల వారు నిమ్మజ్జనము చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట టౌన్ సిఐ వెంకటయ్య, రూరల్ సిఐ రాజశేఖర్, రూరల్ ఎస్ఐ బాలు నాయక్, మున్సిపల్ డి.ఇ సత్యారావు, టిపిఒ సోమయ్య, ఏ ఇ తిరుమలయ్య, ఆర్ఐ శ్రీధర్ మున్సిపల్ సిబ్బంది ఎస్ఎస్ఆర్ ప్రసాద్, యాదగిరి, సమ్మి, రంజిత్, వేణు పాల్గొన్నారు.

### కాంగ్రెస్,బిజెపిల రహస్య ఒప్పందాలకు
# ప్రజలే బుద్ధి చెబుతారు

❖ *మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్*



**దశ,తుంగతుర్తి:** తెలంగాణ కొరకు పోరాటం చేసి, రైతుల కొరకు పాటుబడిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై రహస్య ఒప్పందాలతో కుట్ర పన్ని కాలేశ్వరం ప్రాజెక్టు కేసుని సిబిఐకి అప్పజెప్పిన బడే బాయ్ చోటే బాయ్ పార్టీలకు ప్రజా క్షేత్రంలో ప్రజలే బుద్ధి చెబుతారని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు. తుంగతుర్తి మండల పరిధిలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మెయిన్ రోడ్డు పై నిరసన తెలిపారు . అనంతరం మాట్లాడుతూ ఒకానొక సమయంలో సిబిఐ మొత్తం బిజెపి అనుకూలమైనదని రాహుల్ గాంధీ సోనియా గాంధీ ప్రియాంక గాంధీ మాట్లాడినారని, అటువంటి బిజెపి డైరెక్షన్లో కాంగ్రెస్ పార్టీ కాలేశ్వరం ప్రాజెక్టు కేసుని సీబీఐకి అప్పజెప్పడం అనేది మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై బిజెపి కాంగ్రెస్ పార్టీలు కలిసి చేసిన కుట్రలోని భాగమేనని అన్నారు. రేవంత్ రెడ్డి ఓటుకు నోటు దొంగ కాబట్టి ఎట్టి పరిస్థితుల్లో నన్ను జైలుకు పంపించిన కెసిఆర్ ని కూడా జైలుకు పంపియాలని కుట్రపూరితమైన రాజకీయ కక్షలో భాగమే అతనిది అన్నారు. రైతుల కోసం పని చేసిన కేసీఆర్ పట్ల తెలంగాణ ద్రోహి, తెలంగాణ ఉద్యమకారులతో కలిసిలేని ,సమైక్యాంధ్ర వాళ్ళ పక్కన చేరి ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి ప్రజల కొరకు చేసింది ఏమీ లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్ రావు, మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండె గాని రాములు గౌడ్ ,, జాజిరెడ్డిగూడెం మండల పార్టీ అధ్యక్షులు సోమేష్ గౌడతిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షులు రఘు వర్ధన్ రెడ్డి, మద్దిరాల మండల పార్టీ అధ్యక్షుడు ఎస్.కె రజాక్, శోభన్ బాబు తదితర టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు .





## మొక్కలు నాటుదాం... పర్యావరణం కాపాడదాం

**దశ, సూర్యాపేట ప్రతినిధి :** డిపార్ట్మెంట్ అఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న స్కూల్ ఎర్త్ క్లబ్, యంగ్ ఎర్త్ లీడర్స్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఔషధ మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గోలి పద్మ పాల్గొని మాట్లాడుతూ.. మొక్కలు నాటుదాం పర్యావరణం కాపాడదాం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బయోసైన్స్ ఉపాధ్యాయురాలు మంజుల, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ జిల్లా కోఆర్డినేటర్ మామిడి శంకరయ్య, ఫీల్డ్ కో ఆర్డినేటర్ కత్తి కోటయ్య,మెంటార్ టీచర్ విశ్వజ్ఞ చారి , ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ఎంగ్ ఎర్త్ లీడర్స్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీశ్రీశ్రీ గణేష్ నవరాత్రోత్సవాలలో భాగంగా సూర్యాపేట పట్టణంలోని 27వ వార్డు ఆర్ కే గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన గణనాథునికి ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. . ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలి, మాజీ కౌన్సిలర్లు బైరు దుర్గయ్య, అనంతుల యాదగిరి, రాపర్తి శ్రీనివాస్, పిసిసి ఎస్సి సెల్ వైస్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి చింతమళ్ళ రమేష్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ నాయుడు, మహిళ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఊట్కూరి దివ్య, యువజన కాంగ్రెస్ నాయకులు నర్సింగ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.
– (దశ, సూర్యాపేట ప్రతినిధి)




నల్గొండ పట్టణంలోని పీజేఆర్ ఇన్ఫ్రా డెవలపర్స్ ఆధ్వర్యంలో సోమవారం వినాయకుడి నిమజ్జనం వేడుకలు ఘనంగా నిర్వహించారు –(దశ, నల్గొండ)



## ప్రీతం జోనా జ్ఞాపకార్థం ప్రభుత్వ జిజెఎం పాఠశాలలో స్కూల్ బ్యాగుల పంపిణీ

**దశ, సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట మాజీ మున్సిపల్ చైర్పర్సన్ గండూరి ప్రవళ్ళికా ప్రకాష్ కుమారుడు గండూరి ప్రీతమ్ జోన జ్ఞాపకార్థంగా ప్రబుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేయడం అభినందనీయమని బీఆర్ఎస్ నాయకులు, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ప్రీతం జోన 5వ వర్ధంతి సందర్భంగా సోమవారం పట్టణంలోని ప్రబుత్వ జీజేఎం స్కూల్ లో బీఆర్ఎస్ నాయకులు చక్రహరి నాగరాజు, మోత్కూరి సందీప్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేసి మాట్లాడారు.కుమారుడి జ్ఞాపకార్థంగా గత ఐదేళ్ళుగా సమాజ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న గండూరి ప్రవళికాప్రకాష్ దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇ.వి.నర్సింహ్మమూర్తి, పోతురాజు నర్సయ్య, వెంకటరమణారెడ్డి, నాయకులు ఎల్గూరి రామ్మూర్తి, రాచకొండ కృష్ణ, ఉపేందర్. రాజేష్, కార్తీక్,షాబుద్దీన్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ చేసిన తప్పుడు ప్రచారానికి నిరసనగా బిఆర్ఎస్ శ్రేణుల నిరసన ర్యాలీ..



**దశ సూర్యాపేట ప్రతినిధి :** అసెంబ్లీలో కాలేశ్వరంపై చేసిన తప్పుడు ప్రచారానికి నిరసనగా టిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీమంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ల పిలుపు మేరకు సూర్యాపేట జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ శ్రేణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి అంజనాపురి కాలనీ చౌరస్తాలో 65వ నెంబర్ జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రి వ్యక్తిగత కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు లు బిఆర్ఎస్ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు.

నిన్న జరిగిన అసెంబ్లీలో హరీష్ రావుకు మాట్లాడే సమయం ఇవ్వకుండా 33 సార్లు మంత్రులు ముఖ్యమంత్రి అడ్డం తగిలారని ఆరోపించారు. కాలేశ్వరం ప్రాజెక్టుకు 94వేల కోట్లు ఖర్చు చేస్తే లక్ష కోట్లు అని తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించి చైతన్యవంతం చేయాలని టిఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## విఘ్నేశ్వరుడు ఆశీస్సులు అందరిపై ఉండాలి

❖ *బిజెవైఎం అధికార ప్రతినిధి సంకినేని వరుణ్ రావు*



**దశ, సూర్యాపేట ప్రతినిధి :** విఘ్నాలన్నింటినీ తొలగించే ఆది దేవుడైన విగ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని భారతీయ జనతా పార్టీ యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సంకినేని వరుణ్ రావు అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 47 వ వార్డులో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పోలగాని ధనుంజయ గౌడ్ ఆధ్వర్యంలో టీం నల్లాలబావి కమిటీ వారి 24 వ గణేష్ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి, కమిటీ సభ్యులు చల్లమల్ల నర్సింహ, రంగినేని లక్ష్మణ్ రావు, తండు సతీష్ గౌడ్, బైరు శ్రీశైలం, గురివింద నాగరాజు, పగిళ్ళ గౌతమ్, గోనె సాయి కిరణ్, పగిళ్ళ రాహుల్, షేక్ నజీర్, అశోక్, శ్యామ్, వివేక్, శ్రీకాంత్, శ్రవణ్, రిథిన్, శశి శ్రీకాంత్, అనిల్, పేరాల లక్ష్మణ్ రావు, శ్రీను నాయక్, ఆనంతుల వేణు గోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎదులాబాద్ చెరువులో చేపలు మృత్యువాత

**దశ, మేడ్చల్:** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎదులాబాద్ శ్రీ లక్ష్మీనారాయణ చెరువులో కలుషిత వ్యర్థాలు కలవడంతో వేలసంఖ్యలో చేపలు మృత్యువాత పడ్డాయి. ఇటీవల కురుస్తున్న వర్షాలకు జవహర్నగర్లోని డంపింగ్ యార్డు నుంచి వ్యర్థ రసాయనాలు ఎరిమల్లేవాగు ద్వారా ఎదులాబాద్ లక్ష్మీనారాయణ చెరువులో కలుస్తున్నాయి. దీంతో చేపలు మృత్యువాత పడుతున్నాయని సుమారు 10 లక్షల ఆస్తి నష్టం జరిగిందని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పోలీసులపై దాడి... నిందితులకు రిమాండ్

❖ *వనస్థలిపురం సీఐ మహేశ్ గౌడ్*

**దశ, ఎల్బీనగర్ :** నిబంధనలు పాటించకుండా అర్ధరాత్రి సమయంలో తెరిచి ఉన్న టిఫిన్ సెంటర్ మూసివేయాలని ఆదేశించిన పోలీసులపై దాడి చేసిన ఘటన సోమవారం తెల్లవారుజామున జరిగింది. పోలీసులపై దాడి చేసిన నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ మహేశ్ గౌడ్ తెలిపారు. వివరాల్లోకి వెళ్తే... ఎల్బీనగర్ లోని చింతలకుంటలో సోమవారం తెల్లవారుజమున 2 గంటల సమయంలో నిబంధనలకు విరుద్ధంగా టిఫిన్ సెంటర్ నిర్వహిస్తు న్నారు. డ్యూటీలో ఉన్న బ్లూకోట్స్ కానిస్టేబుల్ ఆర్.లింగం, హోంగార్డు ఎం.యాదయ్య గమనించి టిఫిన్ సెంటర్ ను మూసి వేయమని ఆదేశించారు. అదే సమయంలో టిఫిన్ చేయడానికి వచ్చిన బొడుప్పల్ కు చెందిన రాపోలు రాకేశ్(30), గుండవెల్లి ప్రసాద్(32) పోలీసు సిబ్బందిపై దాడి చేసి, విధులకు ఆటంకం కలిగించారు. పోలీస్ సిబ్బంది ఫిర్యాదు మేరకు వనస్థలిపురం పోలీసులు కేసు నమోదు చేశారు. దాడి చేసిన ఇద్దరు వ్యక్తులతోపాటు చింతలకుంటకు చెందిన టిఫిన్ సెంటర్ నిర్వాహకుడు వనం పవన్(19)ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. టిఫిన్ సెంటర్ నిర్వాహకులు నిర్ణీత సమయంలోపు టిఫిన్ సెంటర్లు మూసివేయాలని, లేకుంటే చట్టరీత్యా చర్య తీసుకుంటామని సీఐ మహేశ్ గౌడ్ హెచ్చరించారు.





మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డలో ఏర్పాటుచేసిన వినాయకుడి విగ్రహం వద్ద స్థానిక మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు
–(దశ, మిర్యాలగూడ)

# మోడీ అభివృద్ధి చూసి బీజేపీలో చేరికలు

❖ *బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజ్గోపాల్గౌడ్*



**దశ, అబ్దుల్లాపూర్మెట్ :** ప్రధాన మంత్రి నరేంద్రమోడీ దేశంలో చేస్తున్న అభివృద్ధిని చూసి బీజేపీలో చేరుతున్నారని బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజ్గోపాల్గౌడ్ అన్నారు. బీజేపీ తెలంగాణ సంఘటనా సంరచనా పర్వ్ 2025లో భాగంగా రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీకి నూతన కమిటీ ఎన్నిక సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు రాజ్గోపాల్గౌడ్, ప్రధాన కార్యదర్శి పోరెడ్డి అర్జున్రెడ్డి హాజరయ్యారు. నియామక పత్రాలు అర్జున్రెడ్డి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రధాని మోడీ దేశంలో చేస్తున్న అభివృద్ధి, ,సంక్షేమాన్ని పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీలో ప్రతి గడపకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. అలాగే ప్రజలు ఎదుర్కొంటున్నసమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా చూడాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షులు పిల్లి బాలమల్లేష్ యాదవ్, పర్వతి బాల్ రెడ్డి, సిద్దంకి జగన్మోహన్ రెడ్డి, కొత్తపల్లి ధన్ రాజ్ రెడ్డి, నూకల శంకర్ రెడ్డిలు పాల్గొన్నారు.

**నూతన కమిటీ ఎన్నిక**

ఉపాధ్యక్షులు ఎరుకల సురేశ్ గౌడ్, కొలన్ దామోదర్ రెడ్డి, మిరియాల జగదీష్, రాజీవ్ సంకల్ప్, ప్రధాన కార్యదర్శులు, బద్దం శ్రీకాంత్ రెడ్డి, పిల్లి అరవింద్ యాదవ్, కార్యదర్శులు పోతురాజు మమత, తంగెడుపల్లి ప్రేమలత రెడ్డి, బత్తిని రాం ప్రసాద్ గౌడ్, గుర్రం శ్రీధర్ రెడ్డి, కోశాధికారి, అనంతుల సాయి కిరణ్ రెడ్డిలను ఎన్నుకున్నారు.

## 14 వ వార్డు ఆటోనగర్లో అన్నప్రసాద వితరణ



**దశ, సూర్యాపేట ప్రతినిధి:** గణనాథుని ఆశీస్సులతో విఘ్నాలు తొలగి ప్రజలందరికి శుభాలు కలగాలని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు అన్నారు. 14 వ వార్డు ఆటోనగర్ నందు కిషోర్ థియేటర్ సమీపంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద ఎనిమిదో వార్షికోత్సవ సందర్భంగా సోమవారం తంగెళ్ల శ్రీనివాస్ రెడ్డి సంగీత, ఎడ్ల సునీల్ కుమార్ విజయ కుమారి, మిక్కిలినేని క్రాంతి కుమార్ దంపతుల ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ ను నిర్వహించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గుండపనేని కిరణ్, గణేష్ నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు రామ్ దేని ఆదినారాయణ, దేశోజు యాదగిరి, కృష్ణ, వేణు, మల్లయ్య, బాలయ్య, మల్లేష్, త్రినాథ్, ఏ యాదగిరి, చిట్టిబాబు, విజయ్, రాజు, పాషా, మిల్కి రాజు, ధీరజ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.